ఆదివారం, తెలంగాణ
# నినాదం
30 నవంబర్ 2025
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## యాదవులకు జనాభాపరంగా హక్కులు కల్పించాలి

- నవీన్ యాదవ్ సన్మాన సభలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్



**ఖమ్మం, నవంబర్ 29(నినాదం):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 18% ఉన్న యాదవులకు జనాభా నిష్పత్తిలో హక్కులు కల్పించాలని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో తొలి ఏకైక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా శనివారం నాడు హైదరాబాదులో రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ కు సన్మాన కార్యక్రమం శుభం కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, రాష్ట్రగొర్రెల పెంపకం దారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య తదితర యాదవ సంఘాల నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 50 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. సన్మానం కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికైనా చట్టసభలో మన యాదవుల సమస్యల్ని ప్రస్తావించడానికి శాసనసభ్యునిగా అడుగుపెడుతున్న నవీన్ యాదవ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. యాదవులకు జనాభాపరంగా చట్టసభలలో ప్రాతినిధ్యం లేకుండా పోయిందని, తక్కువ జనాభా కలిగిన వారు ఐకమత్యంతో పదవులు సాధిస్తున్నారని, తరతరాలుగా యాదవులపై భౌతికంగా మానసికంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులంతా ఏకత్రాటిపైకి వచ్చి సమస్యల్ని పరిష్కరించుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. యాదవులు పశువులు గొర్రెలు వృత్తిని ఆధారంగా చేసుకుని అడవులలో జీవాలు మేపుకుంటూ కొండలు గుట్టలు ఎక్కి దిగుతూ, విష సర్పాలు వన్యప్రాణులు దాడులతో ఎంతోమంది చనిపోతున్నారని, 50 సంవత్సరాలకే మోకాళ్ళ నొప్పులతో కదలలేని పరిస్థితిలో అనారోగ్యంతో ఉంటున్నారని, ఇలాంటి దుర్భర జీవితం గడుపుతున్న యాదవులకు రాజ్యాంగంలో స్థానం లేకుండా గతంలో మనకు ఉన్న ఎస్ ఎన్ టి సర్టిఫికెట్ ను రద్దుచేసి బిసి డి లో చేర్చడం చాలా అన్యాయమని, బీసీ ఏ లో చేర్చాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 559 1016 జీవోలను ప్రభుత్వం అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి గొర్రెల కాపరికి బీసీ సోదరులు గీత కార్మికులు చేనేత కార్మికులు, మత్స్య కార్మికుల్లాగా నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సన్మాన గ్రహీత నవీన్ యాదవ్ యాదవుల సమస్యల్ని చట్టసభల్లో ప్రస్తావించి పరిష్కరిస్తానని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి కోదాడ శ్రీనివాస్ యాదవ్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, రేఖ మురళి మారుతి ఎట్టయ్య పుట్టా ఉపేందర్, పల్లెబోయిన శ్రీనివాస్ వర్ధబోయి న నరసింహారావు,మొరి మేకల నాగేశ్వరరావు, తోడేటి లింగరాజు బరిగల రామ్మూర్తి అంగడాల అనిల్, సంగం బిక్షపతి యాదవ్ వాకదాని కోటేశ్వరరావు, మేకల సురేష్ మరియుతదితరులు పాల్గొన్నారు.

## భూపతిపేట చెకపోస్ట్‌ను సందర్శించిన మహబూబాబాద్ ఎస్పీ డా.శబరీష్...



**మహబూబాబాద్ నవంబర్ 29(నినాదం ):**జిల్లాలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాగేందుకు జిల్లా పోలీసులు అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తిచేసినట్టు జిల్లా ఎస్పీ డా. శబరీష్ అన్నారు. ఎన్నికల సమయంలో జరిగే అక్రమ రవాణా నగదు పంపిణీ మద్యం సరఫరా వంటి చట్టవిరుద్ధ చర్యలను అరికట్టేందుకు జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.చెక్‌పోస్టుల వద్ద 24 గంటలు పోలీస్ సిబ్బంది డ్యూటీలో ఉంటూ, వాహనాలు %-% వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. చట్టాన్ని ఉల్లంఘించే ప్రయత్నాలను ముందుగానే నిరోధించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసారన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి గస్తీలు, సర్ప్రైజ్ చెకింగ్ మరియు నిరంతర పర్యవేక్షణ ను మరింత బలపరిచినట్టు ఎస్పీ పేర్కొన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై తక్షణ చర్యలకు వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే 100కు కానీ సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.


## ప్రాణాలను పణంగా పెట్టి దీక్షకు పూనుకున్న కేసీఆర్..





### దీక్షతో దిగివచ్చిన ప్రభుత్వాలు
### తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను స్మరించడమే దీక్ష దివస్
### దీక్షా దివస్‌లో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం):** తెలంగాణ రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా తన ప్రాణాలను ఫణంగా పెట్టి కెసిఆర్ దీక్షకు పూనుకున్నారన్నారని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ చౌరస్తాలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్ష దివస్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ తెచ్చిడో కేసీఆర్ సచ్చుడో.. అనే నినాదంతో 29 నవంబర్ 2009 సంవత్సరంలో కెసిఆర్ 11 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటే అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర సాధనకు శ్రీకారం చుట్టిందన్నారు. కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు ఎన్నో అడ్డంకులు ఆటంకాలు సృష్టించడానికి ఆంధ్ర పాలకులు చేసిన కుట్రలు అన్ని ఇన్ని కావని తెలంగాణ రాష్ట్ర సాధనలోఉద్యమాలు త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. హైదరాబాద్ మహానగరంలో దీక్షకు పూనుకుంటే ఆంధ్ర పాలకులు కేసీఆర్ దీక్షను భగ్నం చేయాలన్న కుట్రలో భాగంగా ఖమ్మం జిల్లాకు తరలించి అక్కడి నుంచి నిమ్స్ ఆస్పత్రికి తరలించగా 11 రోజులపాటు మంచి నీరు కూడా ముట్టుకోకుండా కేసీఆర్ దీక్ష చేశారన్నారు. అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ఏకవాక్య తీర్మానంతో ప్రకటన చేయడం జరిగిందన్నారు. నీరు నిధులు నియామకాలు తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కుగా భావించి సాగించిన తెలంగాణ ఉద్యమం కెసిఆర్ సారథ్యంలో సాకారం అయిందన్నారు. దశాబ్దాలుగా తెలంగాణ కోసం పోరాటం సాగించిన నిజాం పాలనలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రక్రియ జరిగిన ఆంధ్ర పాలకులు అడ్డుకొని తెలంగాణకు ద్రోహం చేశారన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని భుజాన ఎత్తుకున్న కేసీఆర్ అకుంఠిత దీక్షతో ముందుకు సాగి లక్షలాది తెలంగాణ ప్రజలను యువతను విద్యార్థులను మహిళలను భాగస్వాములను చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రం కళా సహకారమైందన్నారు. ఎందరో విద్యార్థులు యువకులు ప్రాణ త్యాగాలు చేయడం జరిగిందని ఉద్యమకారుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అన్నది ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. మలిదశ ఉద్యమానికి ఉద్యమ నాయకుడిగా ముందుకు సాగిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన ద్వారా చిరకాల ఆకాంక్షను నెరవేర్చారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ సాధకుడు ఉద్యమ నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం వల్ల తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. కృష్ణ గోదావరి జలాలలో వాటా ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు ప్రపంచమే గర్వించదగ్గ తాగునీటి ప్రాజెక్టు మిషన్ భగీరథ వంటివి చేపట్టి తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా శాశ్వత పరిష్కారాలే లక్ష్యంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లారన్నారు. ప్రతి పట్టణానికి ప్రతి పల్లెకు ప్రతి గడపకు నీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని అభివృద్ధి, సంక్షేమంతో ప్రపంచం తెలంగాణ వైపు చూసే విధంగా తీర్చిదిద్దారన్నారు. కెసిఆర్ గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర ఏ పార్టీతో ప్రపంచ ప్రజల అందరికీ తెలుసు అన్నారు. పార్టీలకు అతీతంగా కేసీఆర్ తెలంగాణ సాధించిన తీరును ప్రతి ఒక్కరు ప్రశంసించడం జరిగిందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 28 రాష్ట్రాలతో పోటీపడి తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర భాగాన నిలపడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో కేసీఆర్ పేరును చేరపడానికి కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నిన ప్రజల గుండెల్లో నుంచి కెసిఆర్ పేరును తొలగించడం అసాధ్యం అన్నది గుర్తించుకోవాలని మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. కెసిఆర్ స్ఫూర్తిని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు పొగడడం జరిగిందన్నది మర్చిపోవద్దన్నారు. తెలంగాణ రాష్ట్రం కలలు సాకారం చేసిన కేసీఆర్ ను తెలంగాణ బిడ్డలు తరాలు తరాలుగా మర్చిపోరు అన్నది గుర్తించుకోవాలన్నారు. కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప ధీరుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ తో వెంట నడిచిన ఉద్యమకారులను ప్రాణ త్యాగాలు చేసిన వారిని ఎన్నడుకి ఈ సమాజం మరువదన్నారు. బీఆర్ఎస్ నాయకులు బైకాని శ్రీనివాస్ యాదవ్, గంగన ముని కురుమయ్య, నాగం శశిధర్ రెడ్డి, పోకల మనోహర్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయంలో జరిగిన అంశాలను కళ్ళకు కట్టినట్లు ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన కెసిఆర్ చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు. అంతకుముందు నల్లవెల్లి కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు తదితరులను మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడమ సత్యం, తులసి రామ్ నాయక్, అర్థం రవి, ప్రదీప్, నరసింహ గౌడ్, వేణుగోపాల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి లతోపాటు నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేసీఆర్ దీక్ష దివాస్ వేడుకలు

### తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన నాయకులు





**ఖమ్మం, నవంబర్ 29(నినాదం):** ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన దీక్ష దివాస్ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి, లింగాల కమల్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో నవంబర్ 29వ తేదీ కెసిఆర్ పూనుకున్న దీక్ష దివాస్ కార్యక్రమంతో కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను సాధించుకున్న మహత్తరమైన రోజుగా వర్ణించిన నేతలు..కెసిఆర్ దీక్షను నీరుగార్చేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రలను గుర్తుచేసిన తెలంగాణ ఉద్యమకారులు...కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో చావు నోట్ల వరకు వెళ్లి పోరాడిన కేసీఆర్ నవంబర్ 29 దీక్ష దివాస్ సంబంధించిన చిత్రాలను పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చిత్ర ప్రదర్శనను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ప్రారంభించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నేడు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో ఘనంగా దీక్ష దివాస్ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మొదట తెలంగాణ ఉద్యమకారుల స్తూపం వద్ద జిల్లా నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి కులాభిషేకం నిర్వహించి, పార్టీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ భారీ చిత్రపటానికి పూలాభిషేకం %ు% పాలాభిషేకం నిర్వహించారు. పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ కార్యక్రమంలో ముఖ్య నేతలు మాట్లాడుతూ నాటి కెసిఆర్ ఉద్యమ చరిత్రను నవంబర్ 29 దీక్షా దివస్ చేపట్టిన విధానాలను నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై టిఆర్ఎస్ పార్టీపై చేసిన కుట్రలను పార్టీ నేతలు తెలంగాణ ఉద్యమకారులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, పార్టీ ముఖ్య నేతలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలెం తండలో మహిళ దారుణ హత్య



**చింతపల్లి, నవంబర్ 29 ( నినాదం) :** మండలంలోని పాలెం తండా లో ఒక వివాహిత మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం,మండలంలోని పాలెం తండా కు చెందిన సభావట్ జ్యోతి (38) అదే తండాకు చెందిన సభావట్ రాజు లు గత కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సభావట్ రాజు ఈనెల 25 వ తేదీన సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో జ్యోతి వ్యవసాయ పొలం వద్ద ఇరువురు గొడవపడ్డారు. ఈ క్రమంలో రాజు జ్యోతిని బండరాయితో తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఎవరికి అనుమానం రాకుండా జ్యోతి మృతదేహాన్ని పక్కనే ఉన్న బావిలో పడేయడం జరిగింది. ఈ క్రమంలో జ్యోతి భర్త శ్రీను జ్యోతి కోసం ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగించిన పోలీసులు శనివారం తండా సమీపంలో ఉన్న బావిలో ఉన్న జ్యోతి మృతదేహాన్ని బయటకి తీసి పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. మృతదేహాన్ని వెలికి తీసే ఘటనలో దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు, నాంపల్లి సిఐ రాజు, మల్లెపల్లి సీఐ నవీన్ కుమార్, మల్లెపల్లి ఎస్సై అజ్మీర్ రమేష్ నాయక్, తదితరులు ఉన్నారు. మృతురాలు జ్యోతి తల్లి బోడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

## దీక్షా దివస్ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు





- జెఎంసి మాజీ తొలి మేయర్ మేకల కావ్య

**జవహర్ నగర్, నవంబర్ 29 (నినాదం):** తెలంగాణ వచ్చుడో .....కేసీఆర్ సచ్చుడో... అన్న నినాదంతో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా నవంబర్ 29, 2009న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి నేటికీ 16 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దీక్ష దివస్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ తొలి మేయర్ మేకల కావ్య అన్నారు. తెలంగాణ దీక్ష దివస్ సందర్భంగా శనివారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కెసిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ నవంబర్ 29, 2009వ సంవత్సరంలో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు నేటికీ 16 ఏళ్లు పూర్తయ్యాయని, తెలంగాణను మలుపు తిప్పిన చారిత్రకమైన రోజు ఈ రోజేనని అన్నారు. కరీంనగర్లోని ఉత్తర తెలంగాణ భవన్ నుంచి సిద్దిపేట రంగ దాంపల్లి లో ఏర్పాటుచేసిన దీక్ష స్థలానికి బయలుదేరిన కేసీఆర్ ను అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించాలని తెలిపారు. దీంతో ఆయన జైలులోనే దీక్ష కొనసాగించాలని తెలిపారు. 2009 డిసెంబర్ 9న ప్రత్యేక తెలంగాణకు ఏర్పాటుకు కేంద్రం హామీ ఇవ్వడంతో ఆయన దీక్షను విరమింప చేశారని తెలిపారు. కెసిఆర్ చేసిన ఉద్యమ పోరాటం గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని జనం ఇప్పటికీ మరవలేదన్నారు. ఆనాడు కెసిఆర్ కోట్ల మందిని ఏకం చేసి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అన్ని రాజకీయ వ్యవస్థలను ఒప్పించి మెప్పించి కులమతాలకు అతీతంగా ఏకం చేసిన దీక్ష దివస్ ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ సంకల్ప బలానికి దీక్ష దక్షతకు సాక్ష్యం ఈ దీక్ష దివసే అని అన్నారు. 60 ఏళ్ల గాయాలు, వేదనలు, తెలంగాణ కన్నీళ్లను తుడిచిన ఉద్యమ నాయకుడు కెసిఆర్యే అని గాలి నీరు నేల ఉన్నంతకాలం తెలంగాణలో కేసీఆర్ అనే మూడు అక్షరాల పదిలంగా ఉంటుందని తెలిపారు. అనంతరం మేడ్చల్ లో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమానికి శ్రేణులుగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల ముదిరాజ్, నాయకులు ఆలూరు రాజశేఖర్ పల్లపు రవి సింగన్న బాలరాజు, సుధాకర్ చారి, పటేల్ మూలపు సోమయ్య, కూటి కంటి వెంకటేష్, రమేష్, సాయి, శ్రీరాములు, సిద్దులు యాదవ్, శ్రీనివాసరెడ్డి, రెడ్డి శెట్టి మహేష్ గుప్తా, టిఆర్ఎస్ పార్టీ అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలి

- మహిళ సిబ్బందిని వేధింపులు, ఆరోపణపై తక్షణమే విచారణ చేపించాలి
- సీపీఐ



**ఖమ్మం, నవంబర్29(నినాదం)**

ఖమ్మం నడిబొడ్డులో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ మన జిల్లా కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా రోగులు వస్తూ ఉంటారని, ఈ హాస్పిటల్ లో అనేక సంవత్సరాల నుంచి డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, భర్తీకి చర్యలు తీసుకోవాలని అనేక సార్లు విజ్ఞప్తి చేసిన భర్తీ చేయట్లేదని ముగ్గురు మంత్రులు జిల్లాని అడ్డం పెట్టుకొని పదవులు సంపాదించుకున్నారు తప్ప ప్రజలకు ఉపయోగపడే పని చేయట్లేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ ప్రతినిధి బృందం ప్రభుత్వ హాస్పిటల్ ని సందర్శించారు. రోగులతో మాట్లాడిన తర్వాత హాస్పిటల్ సూపర్డెంట్ ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సలాం వివరిస్తూ ఖమ్మం నడిబొడ్డులోనే ఉప ముఖ్యమంత్రి ఉండి కనీసం గుండె, కిడ్నీ, గ్యాస్, లివర్, న్యూరో డాక్టర్లని తెచ్చుకోలేక పోవటం సిగ్గు చేటు అని, పెరాలసిస్ వచ్చిన వారికి బీపీ టాబ్లెట్ వేసి ప్రైవేట్ హాస్పిటల్ కి పంపిస్తున్నారని, ఇంత పెద్ద ప్రభుత్వ హాస్పిటల్ ఆక్సిడెంట్ అయిన వారికి జబ్బుతో వచ్చిన వారికి ప్రయివేట్ హాస్పిటల్స్ కి పేర్లు చెప్పి పంపిస్తున్నారని ఉన్న మందులు ఉపయోగ పెట్టకుండా డేట్ అయిపోయిన తర్వాత బయట పడేస్తున్నారని కొంత మంది మేము చెప్పిందే వినాలని ఇష్టం వచ్చినట్లు మాటలు, మహిళ సిబ్బందిని వేధిస్తున్నారని అనేక మార్లు పత్రికల్లో వస్తున్నాయని తక్షణమే విచారణ జరిపించాలని లేక పోతే సరైన బుద్ధి చెప్తామని సలాం అన్నారు. కొంత మంది ఫుడ్ కాంట్రాక్ట్, లేబర్ కాంట్రాక్ట్, సెక్యూరటీ గార్డ్స్ కాంట్రాక్ట్స్, మీరు ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు రాస్తూ వ్యవరిస్తున్నారని అంటూ, మొత్తం మీద ఖమ్మం జిల్లా ప్రజలకు ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్స్ లేనీ కారణంగా అధికార ఇష్ట రాజ్య%శీ%గా వచ్చే రోగులకు శాపంగా మారిందని ఈ విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకోపోతామని అవసరం అయితే సీఎం వచ్చే సందర్భంగా అడ్డుకొనీ విషయాన్ని సీఎం ముందు పెడతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంభశివరెడ్డి, జిల్లా నాయకులు, త్రి టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శేషీధర్, జాల నర్సింహారావు, ఎస్.కె చానా, డి శేఖర్ నాయక్, ఎస్.కె. రహమాన్, ముజమ్మిల్, ఎన్.నర్సింహచారి, దుర్గా నాథ్ తదితరులు ఉన్నారు.

## ప్రగతిశీల విద్యార్థుల కోసం సమాజం ఎదురుచూస్తోంది

### ప్రొఫెసర్ ఎ.వినాయక రెడ్డి





**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం) :** సమాజంలో అసమానతలు పెరిగిపోయాయని, పాఠ్యాంశాలలో హేతువాద, లౌకిక భావాలను తొలగిస్తున్నారని సమాజానికి ప్రగతి శీల విద్యార్థుల అవసరం ఉందని ప్రో. వినాయక రెడ్డి అన్నారు. పి డి ఎస్ యూ 23 వ నిజామాబాద్ జిల్లా మహాసభల సందర్భంగా ఆర్మూర్ పట్టణంలో సి కన్వెన్షన్ లో ప్రతినిధుల సభను నిర్వహించారు. ముందుగా బిగి పిడికిలి జెండా ను పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు ఆర్.గౌతం కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎ.వినాయక్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొఠారి కమీషన్ సిఫారసు ప్రకారం విద్యకు సరిపడా నిధులు కేటాయించకుండా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నారని, నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యను మొత్తం కాషాయకరిస్తున్నారనీ అన్నారు. ముఖ్య వక్త గా హాజరైన ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ప్రో.ఆర్.లింబాద్రి మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యను ప్రోత్సహించటం వలన పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరం అవుతున్నారనీ, ప్రభుత్వ యూనివర్సిటీ లలో పరిశోధనలు, రిక్రూట్మెంట్ జరగడంలేదని ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేస్తున్నారని, కార్పొరేట్ యాజమాన్యాల కోసం ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ ఉన్నత విద్యను పేద విద్యారులకు అందకుండా చేస్తున్నారని అన్నారు. సమాజాన్ని ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత పి డి ఎస్ యూ విద్యార్థుల మీద ఉందని అన్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పస్క నర్సయ్య, పోచయ్య (టీచర్)గారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని అధ్యయనం చేయాలని సమాజాన్ని మార్చే శక్తి విద్యార్థులకు ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి జి.రమేష్, పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్ లు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో పూర్వ పి డి ఎస్ యూ నాయకులు,ఆహ్వాన సంఘం సభ్యులు,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. సభలో అరుణోదయ సాంస్కృతిక కళారూపాలు, నృత్యం, పాటలతో సభను ఉత్తేజ పరుస్తూ, ఉద్యమ స్ఫూర్తిని నింపారు. అరుణోదయ నాయకులు దాసు, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.



# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
30 నవంబర్
2025



## బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం
# ప్రత్యేక సమావేశాలు

రంగంలోకి దిగిన
ఒక మాజీ ప్రజా ప్రతినిధి...
యువత కుల
సంఘాలతో ప్రత్యేక భేటీలు....
చాప కింద నీరులా
ముమ్మరంగా ప్రచారం..

**జమ్మికుంట, నవంబర్ 29 (నినాదం) :** హుజురా బాద్ నియోజకవర్గం లో ప్రతి గ్రామం లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ యువతను టార్గెట్ చేస్తూ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్న ఒక మాజీ ప్రజా ప్రతినిధి. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సుడిగాలి పర్యటనలు చేస్తూ తమ అభ్యర్థుల గెలుపు కోసం ప్రయత్నం చేస్తుంటే మరొకవైపు ఒక బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధి మాత్రం చాప కింద నీరులా కుల సంఘాలు యువతతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ గెలుపే లక్ష్యంగా వారికి సూచనలు సలహాలు ఇస్తున్నారు. నియోజకవర్గంలోని ఇల్లంతకుంట వీణవంక జమ్మికుంట మండలాల లో తనకున్న పలుకుబడిని ఉపయోగించి ప్రతి ఊరు నుండి కొంతమంది యువకులను పెద్దలను మహిళలను తీసుకొని వారితో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికల రూపొందించడం జరుగుతుంది. ఆర్భాటాలకు దూరంగా కార్యకర్తల మనోభావాలు దెబ్బ తినకుండా వారికి అండగా ఉంటామని ఈసారి ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలని వారికి ధైర్యం చెబుతూ పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆ నాయకుడు కీలక పాత్ర పోషిస్తున్నాడు.



**వ్యూహరచనలో అపర మేధావి...**
టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఆ ప్రజాప్రతినిధి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఎక్కువ శాతం విఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వ్యూహం రచిస్తూ తన ప్రణాళిక ప్రకారం సమావేశాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నారు. గతంలో కూడా ఆ ప్రజా ప్రతినిధి తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ టిఆర్ఎస్ పార్టీకి ఎక్కువ శాతం ఓట్లను తీసుకురావడంలో విజయం సాధించాడు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో బలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి దడ పుట్టించే విధంగా టిఆర్ఎస్ క్యాడర్ ను దగ్గరకు తీసుకొని పార్టీలకు అతీతంగా టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని అందరిని కలుపుకొని ముందుకు వెళ్లాలని ముఖ్యంగా యువతను టిఆర్ఎస్ వైపు తిప్పుకోవడంలో ఆ నేత చేస్తున్న ప్రయత్నాలు మంచి సత్ఫలితాలను ఇస్తున్నాయని స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది.

**ఒకరి కన్నా ఎక్కువగా**

**బరిలో లేకుండా ప్రయత్నం..**
గ్రామపంచాయతీ ఎన్నికలలో పార్టీ గుర్తు ఉండదు కాబట్టి టిఆర్ఎస్ పార్టీ నుండి ఒకరి కంటే ఎక్కువగా పోటీ చేసే అభ్యర్థులను గుర్తించి వారిని బుజ్జగించి పార్టీ ఓట్లు చీలకుండా ఆ నాయకుడు గట్టి ప్రయత్నం చేస్తున్నాడు. అధికార పార్టీ ఓట్లు చీలాలంటే టిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య పోటీ ఉండకూడదని ఆశావాహులు ఎంతమంది ఉన్నా గెలిచే అభ్యర్థిని గుర్తించి అతనిని బరిలో నింపాలని ఇప్పటినుండే ప్రయత్నాలు మొదలుపెట్టి ఎన్నికల వేల వరకు ఫైనల్ లిస్టు తయారు చేయడంలో ఆ నేత బిజీగా ఉన్నట్లు సమాచారం.

**అన్ని వర్గాల ఆత్మీయుడు ఆ నాయకుడు..**
నియోజకవర్గంలో అన్ని వర్గాల నాయకులతో అన్ని వర్గాల కుల సంఘాలతో సత్సంబంధాలు కలిగిన ఆ నాయకుడు ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెరిపే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణతో సైలెంట్గా దూసుకు వెళ్తున్నాడు. మనకు ఉన్న పరిచయాలు యువతల ఫాలోయింగ్ ఆయనకు కలిసి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. ఇదే జరిగితే నియోజకవర్గం లోని ఈ మూడు మండలాలలో ఎక్కువ స్థానాలు టిఆర్ఎస్ పార్టీకి వెళ్తాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఆ నేత ప్రయత్నాలు ఎంతవరకు పలిస్తాయో వేచి చూడాల్సిందే.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 29.(నినాదం):** కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి

**మీడియా సమావేశంలో బిజెపి నేత యాదగిరి సునీల్ రావు..**

**జమ్మికుంట, నవంబర్ 29 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి జిల్లా నాయకులు యాదగిరి సునీల్ రావు అన్నారు. శనివారం వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సునీల్ రావు మాట్లాడుతూ, వీణవంక మండలం తో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. గత 23 మాసాలుగా గ్రామపంచాయతీలలో పాలకవర్గాలు లేక ఎన్నికలు జరిగాక స్పెషల్ ఆఫీసర్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా ఏ గ్రాంట్ అనేది విడుదల చేయలేదని ఆయన తెలిపారు. గత పాలకవర్గం లో పనులు జరిగాయి అంటే ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులే కారణమని స్పష్టంగా అధికారిక లెక్కల తో పాటు కనిపిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా ప్రతి మండల కేంద్రాల్లో బ్రహ్మాండంగా రహదారుల నిర్మాణం చేయడం జరిగిందని 15వ ఆర్థిక సంఘం నిధులు దాదాపు 3,000 కోట్ల రూపాయలు గత రెండు సంవత్సరాల సంబంధించి ఈ సంవత్సరం మార్చిలో విడుదల అయ్యాయని



ఎన్నికలు నిర్వహించకపోతే 3000 కోట్ల రూపాయల నిధులు మళ్లీ వెనక్కి వెళ్తాయని ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సునీల్ రావు తెలిపారు. ప్రజలు ఆలోచించి నిస్వార్థంగా సేవ చేసే నాయకులను ఎన్నుకోండి అని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిజెపి నాయకులను గెలిపించాలని ప్రజలకు సూచించారు. అభివృద్ధి జరగాలంటే అది కేవలం బిజెపితోనే సాధ్యమని కేంద్రం నిధులు గ్రామాలకు నేరుగా వస్తాయని ఆలోచించి యువత బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల బిజెపి అధ్యక్షులు నరేష్ జిల్లా కార్యదర్శి కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు జిల్లా కార్యదర్శి నరసింహ రావు నాగరాజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**42శాతం రిజర్వేషన్స్ క్యాబినెట్ ఆమోదించి చట్టాన్ని చేసింది కాంగ్రెస్ పార్టీ**
**రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధరపురి ప్రతినిధి,నవంబర్ 29,(నినాదం) :** బీసీల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎంత జనాభాకు అంత వాటా.. ఇదే కాంగ్రెస్ పార్టీ మాట అని , తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే స్ఫూర్తి తోపని చేస్తోందన్నారు. రాష్ట్ర ఆవిర్భావం నుంచి పదేళ్ల పాటు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలను, ముఖ్యంగా బీసీలను అణగదొక్కిందని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో 34 శాతంగా ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించి ఆనాడు బీసీలకు తీరని అన్యాయం చేశారని బీసీలకు వారి జనాభా ప్రకారం వాటా దక్కాల్సిందేనని నాడు కాంగ్రెస్ చేసిన పోరాటాన్ని అప్పటి సీఎం కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు అదే పార్టీ నాయకులు బీసీ రిజర్వేషన్ల కోసం రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించడం బీసీ సమాజం గమనిస్తోందని అన్నారు.అధికారంలో ఉన్న సమయంలో బీసీలకు తీరని అన్యాయం చేసిన బీఆర్ఎస్, ఇదే అంశంపై ఇప్పుడు పోరాటం చేస్తామనడం అవకాశవాద రాజకీయానికి అతిపెద్ద ఉదాహరణ అని ఎద్దేవాచేశారు. బీసీలకు రిజర్వేషన్ పెంచాల్సి వస్తుందనే కుట్రతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను అధికారికంగా బయటపెట్టలేదని ఆరోపించారు. సర్వేలో బీసీలు 50 శాతానికి పైగా ఉన్నట్లు తేలినా కావాలని వారికి అన్యాయం చేసింది నాటి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆరోపణలు గుప్పించారు. బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఇక అన్నీ హామీలను నెరవేరుస్తూ పోతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత పకడ్బందీగా చేపట్టిన కుల గణనలో కొందరు ప్రధాన రాజకీయ పార్టీల పెద్దలు పాల్గొనకపోవడం బాధాకరమని , ప్రధానంగా బీసీల అభ్యున్నతి కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో వారు పాలు పంచుకోకపోవడం ఆయా వర్గాలపై వారికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేసిందన్నారు. ముఖ్యంగా గత పదేళ్ల పాటు అధికారంలో ఉండి.. నేడు బీసీల గురించి మాట్లాడుతున్న వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. “బీసీల కోసం నిజమైన పోరాటం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వవే అని స్పష్టం చేశారు. కేటీఆర్ మాత్రం బీసీల పేర్లు చెప్పుకుంటూ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారన్నారు. అసెంబ్లీలో అన్ని పార్టీల ఏకాభిప్రాయంతో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధైర్య నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. బీసీల కోసం మాటలు చెప్పడం సులువేనని కానీ అసెంబ్లీలో హాజరై మద్దతు ఇవ్వడం నిజమైన కర్తవ్యమన్నారు. అది బీఆర్ఎస్ చేయలేదని అని మంత్రి తీవ్ర స్థాయిలో విమర్శించారు. “కాంగ్రెసు పార్టీ పక్కా బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల పార్టీ



అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ నుండి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో సహా అన్ని వర్గాలను కలుపుకునే నాయకుడని అన్నారు. ఈ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం సామాజిక న్యాయం, సమానత్వం,అవకాశాల పంపిణీ కోసమని జగిత్యాల జిల్లా అధ్యక్షుడుగా ఒక బీసీ నాయకుడిని నియమించడం ఇందుకు నిదర్శనం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా దూసుకుపోతోందని రోడ్లు, డ్రైనేజీలు, నీటి సదుపాయాలు, సంక్షేమ పథకాలు ప్రతి విషయంలో ప్రజలు మార్పును స్పష్టంగా చూస్తున్నారన్నారు. ప్రతి రంగంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే విధంగానే ఉన్నాయని అన్నారు. బీసీల అభివృద్ధి మాటలో కాకుండ చేతల్లో ఉండాలని ఈ రాష్ట్రంలో రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బీసీలను బలోపేతం చేయడానికి కాంగ్రేసు పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల మద్దతు వస్తోందన్నారు. బలహీన వర్గాల కోసం పోరాటం కొనసాగుతూనే ఉంటుందను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవాల జోరు! భారీగా బేర సారాలు..?

**పోటీకి వెళితే భారీగా ఖర్చు వస్తుందని నాయకుల అభిప్రాయం**
**భివృద్ధి పనుల కోసం అంటూ జనం కూడా ఏకగ్రీవాల వైపు మొగ్గు**

**కోదాడ( నినాదం):** సర్పంచ్పదవులకు వేలం పాటలు జోరుగా కొనసాగుతున్నాయి. అభివృద్ధి పనుల కోసమంటూ జనం కూడా ఏకగ్రీవాల వైపే మొగ్గు చూపుతున్నారు. ఆశావహులు ఎంతయినా ఖర్చు చేసేందుకు సిద్ధపడుతున్నారు. కొన్ని చోట్ల గ్రామ ఉమ్మడి అవసరాలను తీర్చేందుకు ముందుకు వస్తుండగా.. మరికొన్ని చోట్ల గ్రామస్తులే అభివృద్ధి పనుల కోసం ఎంత ఖర్చు చేస్తారని బేరాసారాలు చేస్తున్నారు. పెద్ద పంచాయతీల్లో రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షలు డిపాజిట్ చేసేందుకు కూడా ఆశావహులు వెనుకాడడం లేదు.

**ఉమ్మడి జిల్లాలో ఏకగ్రీవాల జోరు?**
సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలంలోని ఓ తండాలో సర్పంచ్, ఉప సర్పంచ్ పదవులకు వేలం నిర్వహించారు. సర్పంచ్ పదవిని రూ. 21 లక్షలకు, ఉప సర్పంచ్ పదవిని రూ.3 లక్షలకు దక్కించుకున్నట్లుగా తెలుస్తుంది. కోదాడ నియోజకవర్గం పరిధిలోని మోతె మండలంలో ఓ తండాలో సైతం గ్రామాభివృద్ధికి రూ. 20 లక్షలు ఇచ్చేందుకు ముందుకొచ్చిన అధికార పార్టీ మద్దతిచ్చే నేత ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని గ్రామస్తులు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రతిపక్ష పార్టీ మద్దతు ఇచ్చే వ్యక్తికి ఉప సర్పంచ్ ఇవ్వాలని




భావిస్తున్నారు. ఇదే నియోజకవర్గంలోని అనంతగిరి మండలంలో ఓ తండా సైతం ఏకగ్రీవం అయ్యేలా కనిపిస్తుంది. ఇదే మండలంలో మరో గ్రామం జనరల్ స్థానం కూడా ఏకగ్రీవం చేసేందుకు నాయకులు పావులు కదుపుతున్నారు.నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం లో ఓ గ్రామంలో సర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామాభివృద్ధి కోసం రూ.20 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నట్లుగా సమాచారం...

**ప్రలోభాలతో జరిగిన ఏకగ్రీవాలు చెల్లవు!**
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వేలంపాటలు, బేరసారాలు, బెదిరింపులు తదితర ప్రలోభాలతో జరిగే ఏకగ్రీవాలు చెల్లవని ఆఫీసర్లు చెప్తున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం జారీ చేసిన సర్క్యులర్ను గుర్తు చేస్తున్నారు. ఈ సారి నామినేషన్లు విత్ డ్రా చేసుకున్న వెంటనే రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్వో) ఫలితాన్ని ప్రకటించకుండా హోల్డ్ పెట్టి, తర్వాత ఆఫీసర్లు గ్రామానికి వెళ్లి ఎన్నిక మోసపూరితంగా, ప్రలోభాలతో జరిగిందా ? బలవంతంగా ఒప్పుకున్నారా ? అనే విషయాలు తెలుసుకోనున్నారు.ఒక వేళ గ్రామంలో వేలం పాటలు జరిగినట్లు, ప్రలోభాలు ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు దొరికినా ఆ గ్రామ ఫలితాన్ని ఆపేస్తారు. ఈ విషయంపై 24 గంటల్లో ఎంక్వైరీ పూర్తి చేసి ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు తేలితే ఆ గ్రామ ఎన్నికను రద్దు చేయాలని కలెక్టర్ ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసే అవకాశం ఉంటుందని ఆఫీసర్లు చెబుతున్నారు. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలకు పాల్పడితే పదవి దక్కకపోగా క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని ఆఫీసర్లు హెచ్చరిస్తున్నారు.

## బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ జారీ చేసిన
# జీవో 46 పై భగ్గుమన్న బిజెపి శ్రేణులు

**ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బిజెపి ఆందోళన జీవో ప్రతుల దహనం**
**ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు**



**కరీంనగర్, నవంబర్ 29(నినాదం) :** బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 పై కరీంనగర్ బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి , జీవో 46 ప్రతులను దహనం చేశారు. ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ , ఓబీసీ రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు లు మాట్లాడుతూ, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ చేసిన వాగ్దానాలన్నీ నీటి మూటలేనని స్పష్టంగా బీసీ సమాజానికి అర్థమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ ఇన్నాళ్లు రాజకీయ డ్రామాలు చేసిందని , నేడు జీవో 46 జారీ చేసి బీసీలకు రిజర్వేషన్లను తగ్గించి కాంగ్రెస్ సర్కార్ బీసీ ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రస్తుతం స్థానిక సంస్థల్లో బీసీలకు కేవలం 22 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దారుణం అన్నారు. దీంతో ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. జీవో 46 ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేకపోతే జరగబోయే ఎన్నికల్లో బీసీలు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుజ్జ శ్రీనివాస్, బండ రమణారెడ్డి ,ఏన్నం ప్రకాష్ , నరహరి లక్ష్మారెడ్డి ,గుంజేటి శివకుమార్, శానగొండ వాసు,నాంపల్లి శ్రీనివాస్, మాసం గణేష్, అవదుర్తి శ్రీనివాస్ ,తిరుపతి సుధాకర్ పటేల్ ,హరి ప్రసాద్ పటేల్ ,ఎడ్ల ప్రసన్న , రంగు సంపత్ గౌడ్, కట్ట రాజు , వొద్నలా కోటేశ్వర్ బోయిని శ్రీనివాస్, పైడి ప్రసాద్ పర్వతం మల్లేశం, బత్తిని మహేష్, అజయ్ ,నారాయణ,తిరుమల్ రెడ్డి, కచ్చుకాయల, రాజేంద్రప్రసాద్, గుంటుక శంకర్ లతోపాటు వివిధ మోర్చా బాధ్యులు, కరీంనగర్ జోన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన
# అడిషనల్ డీసీపీ వెంకటరమణ



**జమ్మికుంట, నవంబర్ 29 ( నినాదం) :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని హుజురాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని అడిషనల్ డీసీపీ వెంకటరమణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా ఆయన పలు అంశాలపై దృష్టి సారించారు. హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంలో రికార్డులను, నిర్వహణ తీరును పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా, చల్పూర్ వంటి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు.

**హత్య కేసు సంఘటన స్థలం పరిశీలన:**
ఇటీవల జమ్మికుంట ప్రాంతంలో జరిగిన హత్య కేసు దర్యాప్తు పురోగతిని తెలుసుకున్నారు. కేసు వివరాలు సాక్ష్యాలను పరిశీలించి, సంఘటన జరిగిన స్థలాన్ని స్వయంగా సందర్శించి, క్షుణ్ణంగా పరిశోధన చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో హుజరాబాద్ ఏసీపీ మాధవి హుజురాబాద్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 29.(నినాదం):** దివ్యాంగులకు అన్ని రంగాలలో ప్రోత్సాహకం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం, సాయంత్రం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులకు అందరూ ప్రోత్సాహకాన్ని అందిస్తూ, సమాజంలో భాగస్వామ్యం చేయాలన్నారు. గతంలో ఎంతోమంది దివ్యాంగులు పట్టుదలతో శ్రమించి వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. ఇటీవలి అందుల క్రికెట్ ప్రపంచ కప్ భారత జట్టు గెలుచుకుందని ఉదాహరించారు. దివ్యాంగులంతా క్రీడలను తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని చెప్పారు. క్రీడల వల్ల ఉల్లాసం కలుగుతుందని వివరించారు. దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. తప్పకుండా డిఆర్ సి సమావేశాలు నిర్వహించి, సమస్యలను తెలుసుకుంటూ, తగు చర్యలు చేపడతామని తెలిపారు. దివ్యాంగులు తమ నైపుణ్యాలు పెంచుకొని, వివిధ రంగాలలో ప్రగతి సాధించాలని సూచించారు. జెండాను ఊపడం ద్వారా దివ్యాంగుల పరుగు పందెపు పోటీలను ప్రారంభించారు. పోటీలలో పాల్గొన్న వారిని అభినందించారు. దివ్యాంగులతో కలిసి చెస్, క్యారం బోర్డు ఆడారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీపీఆర్వో విష్ణువర్ధన్, సంక్షేమ శాఖ అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



